**Andhra Jyothi**

# కొత్త గురుకులాలకు 775 పోస్టులు

హైదరాబాద్, సెప్టెంబరు 8(ఆంధ్రజ్యోతి): తెలంగాణలో నూతనంగా ప్రారంభించనున్న 10 గురుకుల పాఠశాలలకు 657 పోస్టులు మంజూరయ్యాయి. ఇందులో టీచింగ్, నాన్ టీచింగ్, ఔట్ సోర్సింగ్ పోస్టులు ఉన్నాయి. పోస్టుల మంజూరుకు గురువారం ఆర్థికశాఖ అనుమతి తెలిపింది. ఈమేరకు ప్రభుత్వ కార్యదర్శి శివశంకర్ ఉత్తర్వులు జారీచేశారు. టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులను రెగ్యులర్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నారు. బెల్లంపల్లి, మానకొండూరు, ఆలంపూర్, చెన్నూరు, వర్ధన్నపేట, దన్వాయ్‌గూడెం, కుల్కూరం, గోపాల్‌పేట, దోమకొండలో గచ్చిబౌలిలో గురుకుల పాఠశాలలు ఏర్పాటుకానున్న విషయం తెలిసిందే. వీటితోపాటు కరీంనగర్‌లో సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ కేంద్రం, రాయకోటిలో గురుకుల క్రీడా కళాశాల ఏర్పాటు కానుంది. 10 గురుకుల పాఠశాలల నిర్వహణకు పోస్టులను మంజూరు చేయాలన్న ఎస్సీ కులాల అభివృద్ధిశాఖ విజ్ఞప్తి మేరకు 657 పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఆదేవిధంగా.. 108 పాఠశాలలను అప్‌గ్రేడ్ చేసి ఆమేరకు 324 టీజీటీ పోస్టులను మంజూరుచేసింది. ఆదేవిధంగా.. 108 పాఠశాలలకు 324 పోస్టులు మంజూరయ్యాయి.

### 118 ఔట్‌సోర్సింగ్ పోస్టులు..

నూతన గురుకులాలు, క్రీడాపాఠశాల, సెంటర్ ఎక్సలెన్సీ కేంద్రంలో వివిధ విభాగాల్లో 118 ఔట్‌సోర్సింగ్ పోస్టులు మంజూరయ్యాయి. పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి తీసుకోవాలని, రెగ్యులర్ పోస్టుల నియామకానికి సర్వీసు రూల్స్‌ను పాటించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

### 657 రెగ్యులర్ పోస్టులు..

**మంజూరైన పోస్టుల వివరాలు..**

| గురుకుల పాఠశాలలకు | రాయకోటి క్రీడా రెసిడెన్షియల్ పాఠశాలలో.. | కరీంనగర్ సెంటర్ ఫర్ ఎక్సలెన్సీ కేంద్రానికి.. |
|---|---|---|
| ప్రిన్సిపల్-10 | ప్రిన్సిపల్ 1 (గ్రేడ్-2) | ప్రిన్సిపల్ 1(గ్రేడ్-1) |
| మ్యూజిక్ టీచర్ 10 | ఫిజికల్ డైరెక్టర్ 1(గ్రేడ్-1) | జూనియర్ లెక్చరర్ 19 |
| పీజీటీలు-90 | పీజీటీలు-5 | పీజీటీ 9 |
| టీజీటీలు-90 | టీజీటీలు-3 | టీజీటీ 1 |
| పీఈటీలు-20 | పీఈటీ-1 | పీఈటీ 1 |
| క్రాఫ్ట్ టీచర్-10 | – | పీడీ 1 |
| లైబ్రేరియన్-10 | లైబ్రేరియన్ 1 | లైబ్రేరియన్ 1 |
| స్టాఫ్‌నర్సు-10 | స్టాఫ్‌నర్సు-1 | స్టాఫ్ నర్సు 1 |
| సూపరింటెండెంట్-10 | సూపరింటెండెంట్ 1 | సూపరింటెండెంట్ 1 |
| సీనియర్ అసిస్టెంట్ 10 | సీనియర్ అసిస్టెంట్ 1 | సీనియర్ అసిస్టెంట్ 1 |
| వార్డెన్-10 | వార్డెన్-1 | వార్డెన్ 1 |